నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 161 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 8-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

భూమికంపనము,సునామి తుఫానుల
రాకతెలియజెప్పు కాకి మనకు
వీరబ్రహ్మమోలె వివరించుచుండును
కావుకావుమనుచు కాలజ్ఞాని

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

----------------------


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




# బ్లడ్ మూన్ కనువిందు

## భారత్‌లో ప్రారంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం..!

- ఆదివారం రాత్రి 11 గంటలకు మొదలు
- టెలిస్కోప్‌ల ద్వారా ఆసక్తిగా వీక్షించిన ప్రజలు
- అవగాహన కల్పించిన నిపుణులు

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రపంచవ్యాప్తంగా భారత్‌తో పాటు అనేక దేశాల్లో చంద్రగ్రహణం కనిపించింది. భారత్‌లో ఆదివారం రాత్రి 9.56 గంటలకు ఇది ప్రారంభమైంది. ఇక ఇదేరోజు రాత్రి 11 గంటలకు 'సంపూర్ణ చంద్రగ్రహణం' మొదలైంది. ఇది తర్వాతి రోజు (సోమవారం) ఉదయం 12.22 గంటలకు ఇదీ వీడనున్నది. అంటే 82

-మిగతా 2 లో



# 'ధైర్యముంటే అమెరికా వస్తువులపై 75 శాతం సుంకాలు విధించండి'..

## మోదీకి క్రేజీవాల్ సవాల్

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ తన ధైర్యాన్ని ప్రదర్శించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కోరారు. భారతీయ వస్తువులపై 50 శాతం సుంకానికి ప్రతీకారంగా అమెరికా దిగుమతులపై 75 శాతం సుంకం విధించాలని సవాల్ విసిరారు. ఆదివారం ఢిల్లీలో మీడియాతో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'ప్రధాని కొంత ధైర్యం చూపించాలని మేం కోరుతున్నాం. దేశం మొత్తం మీ వెనుక ఉన్నది. భారత్ ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకం విధించింది. బదులుగా మీరు అమెరికా దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. అప్పుడు ట్రంప్ తలొగ్గుతారో లేదో చూడండి' అని

-మిగతా 2 లో



# మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం

- రూ.7,658 కోట్లతో గోదావరి తాగునీటి ప్రాజెక్టు ఫేజ్-2, 3 పథకాలకు నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపు
- మూసీకి 2.5.. హైదరాబాద్ తాగునీటికి 17.5 టీఎంసీలు
- ఓఆర్ఆర్ ఫేజ్-2 తాగునీటి సరఫరానూ ప్రారంభించనున్న సీఎం

**హైదరాబాద్/**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన కలల ప్రాజెక్టుగా చేపట్టిన మూసీ పునరుజ్జీవ పనులకు సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా రూ.7,360 కోట్లతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులను మంచినీటితో నింపేందుకు ఉద్దేశించిన గోదావరి తాగునీటి ప్రాజెక్టు ఫేజ్-2, 3 పథకాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు ఓఆర్ఆర్ ఫేజ్-2లోని ప్రాంతాలకు తాగునీటి స రఫరా కోసం చేపట్టిన ప్రాజెక్టులో నిర్మించిన 15 కొత్త రిజర్వాయర్లను ప్రారంభించనున్నారు. కాగా, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్) విధానంలో చేపడుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి పెట్టనుండగా, కాంట్రాక్టు సంస్థ 60 శాతం నిధులను సమకూర్చుకోనుంది. పనులు ప్రారంభమైన తరువాత నుంచి రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తారు. వీటిలో మూసీ పునరుజ్జీవానికి 2.5 టీఎంసీల నీటిని కేటాయించి.. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నింపనున్నారు. మిగతా 17.5 టీఎంసీలను హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు

-మిగతా 2 లో




# నువ్వా..నేనా?

## రేపే ఎన్నికలు.. ఫలితాల ప్రకటన



- ఉపరాష్ట్రపతి ఎన్నికలో రసవత్తర పోరు
- ఆధిక్యంలో ఎన్డీయే అభ్యర్థి
- క్రాస్ ఓటింగ్‌పై 'ఇండియా' ఆశలు



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంగళవారం జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సన్నాహాలు తుది దశకు చేరుకున్నాయి. అధికార ఎన్డీయే, ప్రతిపక్ష కూటముల మధ్య తీవ్రమైన పోరు నడుస్తోంది. అయితే, బీజేడీ, బీఆర్ఎస్ సహా మొత్తం 18 మంది ఎంపీలు ఎవరికి ఓటు వేస్తారన్న విషయంలో స్పష్టత లేదు. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే ఎన్డీయే అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్.. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డిపై 439-324 ఓట్ల తేడాతో స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నారు. ఇది అన్ని పార్టీల ఎంపీలు తమ పార్టీల విధానాలకు అనుగుణంగా ఓటు వేస్తే, ఇంకా నిర్ణయం తీసుకోని వారి ఓట్లు ఎవరికి వెళ్తాయో పరిగణనలోకి తీసుకోకుండా లెక్కిస్తే వచ్చిన

-మిగతా 2 లో

# నిమజ్జనం సంపూర్ణం!

- ముగిసిన వినాయక నిమజ్జనాలు..
- గ్రేటర్ హైదరాబాద్‌లో గంగమ్మ ఒడికి 2.70 లక్షల విగ్రహాలు
- పోలీసు, జీహెచ్ఎంసీ సహా వివిధ శాఖలకు సీఎం అభినందనలు
- ఊరేగింపుల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 170 మందిపై కేసులు



**హైదరాబాద్,**
వినాయక చవితి సందడి ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు పూర్తయ్యాయి. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి వరకు 3,03,585 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం తర్వాత ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్ వైపునకు నగరంలోని ఇతర విగ్రహాలను అనుమతించారు. చంద్రగహణం నేపథ్యంలో ఆదివారం రాత్రి ఏడు గంటల్లోపే అన్ని చోట్ల నిమజ్జనాలు పూర్తి చేశారు. దిల్‌సుక్‌నగర్ కొత్తపేట పరిధిలోని

-మిగతా 2 లో

# గురుకులాలంటే ఎందుకంత చిన్నచూపు

## కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శం



- విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కేసీఆర్
- 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి
- సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు అన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని విమర్శించారు.గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని

-మిగతా 2 లో



# జపాన్ ప్రధాని పదవికి షిగెరు ఇషిబా రాజీనామా

## పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతోనే తాను ఈ నిర్ణయం

**న్యూఢిల్లీ**
జపాన్ దేశ ప్రధాన మంత్రి పదవికి షిగెరు ఇషిబా రాజీనామా చేశారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ముఖ్యంగా జూలైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఇటీవల ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఇషిబా తన పదవికి రాజీనామా చేశారు.గత ఏడాది ఫుమియో కిషిద రాజీనామా తర్వాత అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో షిగెరు ఇషిబా విజయం సాధించారు. అక్టోబర్‌లో జపాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ ఏడాది జూలైలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్ ఎగువసభలో అధికార సంకీర్ణ సర్కారు మెజారిటీని సాధించలేకపోయింది. అంతకుముందు దిగువ సభలోనూ మెజారిటీ కోల్పోయింది. దాంతో సొంత పార్టీ సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికలు నిర్వహించాలా? వద్దా? అనే

-మిగతా 2 లో

# బీజేపీ బ్యాక్ ఆఫీస్‌గా ఈసీ?

- ఓట్ల చోరీదారులను పదేండ్లుగా కాపాడుతోంది
- జీఎస్టీ సంస్కరణల్లో మా విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోలేదు
- ప్రధాని అహం దేశాన్ని దెబ్బతీస్తోంది :
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ**
కేంద్ర ఎన్నికల సంఘం "ఓట్ల చోరీలో బీజేపీ బ్యాక్-ఆఫీస్‌గా" మారిందా? అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఆదివారంనాడిక్కడ ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కర్నాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఓటర్ల మోసానికి సంబంధించిన దర్యాప్తులో వివరాలను దాచిపెట్టాలని ఈసీ తీసుకున్న నిర్ణయంపై మీడియా నివేదికను

-మిగతా 2 లో

# మహేశ్ ఆత్మహత్యకు రేవంత్, సీతక్కదే బాధ్యత

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ములుగు మునిసిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు మహేశ్ ఆత్మహత్యకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. నెలలతరబడి వేతనాలు చెల్లించని కారణంగానే మహేశ్ ఆత్మహత్యచేసుకొని చనిపోయారని, ఈ దుస్థితిని తెచ్చినందుకు సీఎం, మంత్రి క్షమాపణలు చెప్పాలని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. ఫోన్‌లో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్.. అండగా


-మిగతా 2 లో

# బీసీ బిల్లుకు కేంద్రం అడ్డు

## కేసీఆర్ కుటుంబమంతా దొంగల ముఠానే

- ఆయన పిలిస్తే కవిత వెళ్లదా?: మహేశ్‌గౌడ్
- విపక్షాల కుట్రలు వెల్లడిస్తాం: పొంగులేటి
- బీసీల కోసం రాహుల్ పోరాటం: సీతక్క
- కేంద్రం మెడలు వంచుతాం: సురేఖ

2 లో



# బ్లడ్ మూన్ కనువిందు

(మొదటి తరువాయి)

నిమిషాల పాటు పూర్తిగా భూమి నీడలోనే చంద్రుడు ఉండనున్నాడు. అయితే ఈ గ్రహణాన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తున్నారు. అలాగే సోమవారం ఉదయం 2:25 గంటలకు చంద్రగ్రహణం వీడనున్నది. సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే సరళరేఖపై వచ్చినప్పుడు ఈ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. కాగా ఈ చంద్రగ్రహణాన్ని చూసేందుకు పెద్దలు, చిన్నారులు ఆసక్తి కనబర్చారు. టెలీస్కోప్‌ల ద్వారా ఈ దృశ్యాన్ని వారు వీక్షించారు. కాగా నిపుణులు, హేతువాదులు ఈ చంద్రగ్రహణం గురించిన అసలు విషయాలను వివరిస్తూ అపోహలను తొలగించే ప్రయత్నాలు చేశారు. వారికి అవగాహనను కల్పించారు. కాగా ఆసియా, పశ్చిమ ఆస్ట్రేలియాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం.. ఐరోపా, ఆఫ్రికా, తూర్పు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పాక్షిక చంద్రగ్రహణం కనిపించింది.

# ‘ధైర్యముంటే అమెరికా వస్తువులపై 75 శాతం సుంకాలు విధించండి’..

(మొదటి తరువాయి)

అన్నారు.కాగా, ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు అమెరికా పత్తి దిగుమతులపై 11 శాతం సుంకం మినహాయింపుపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు, అలాంటి చర్య ముఖ్యంగా గుజరాత్ రైతులకు ప్రతికూలంగా ఉంటుందని, అమెరికా రైతులను సంపన్నం చేస్తుందని అన్నారు.మరోవైపు కేంద్రం నిర్ణయం వల్ల భారతీయ పత్తి ఉత్పత్తిదారులను దుర్బలంగా మార్చిందని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. వారి ఉత్పత్తులను విక్రయించడానికి తగిన మార్కెట్ లేదని ఆరోపించారు. దీంతో అప్పుల భారంతో కుంగిపోయిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశమున్నదని ఆయన హెచ్చరించారు.

# మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం

(మొదటి తరువాయి)

వినియోగించనున్నారు. నీటి తరలింపు మార్గం మధ్యలో ఉన్న 7 చెరువులను కూడా నింపుతారు. 2027 డిసెంబరు నాటికి హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేందుకు, ప్రతిరోజూ నల్లా నీటిని సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టును ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది.ద

# నిమజ్జనం సంపూర్ణం!

(మొదటి తరువాయి)

సమతాపురి కాలనీలో ఏర్పాటు చేసిన 63 అడుగుల వినాయక విగ్రహాన్ని నిర్వాహకులు ఫైరింజన్ల సాయంతో అదే చోట నిమజ్జనం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శోభాయాత్రలు సజావుగా సాగేందుకు కృషి చేసిన మునిసిపల్, పోలీసు, విద్యుత్, రెవెన్యూ, పంచాయతీ, ఇతర శాఖల సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులు, క్రేన్ ఆపరేటర్లకు అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జన వేడుకలు 40 గంటలపాటు కొనసాగాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 40 అడుగులు కంటే ఎత్తున్న విగ్రహాల సంఖ్య పెరగడంతో ఈసారి శోభాయాత్ర కొంత ఆలస్యమైందన్నారు. నిమజ్జన ఊరేగింపుల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 170 మందిని గుర్తించి కేసులు నమోదు చేశామని తెలిపారు. అలాగే, ఊరేగింపుల్లో చిన్నపాటి గొడవలకు సంబంధించి 5 కేసులు నమోదయ్యాయని, పిక్ పాకెటింగ్ కేసుల్లో మరికొందరిని పట్టుకున్నామని సీపీ వివరించారు.ద

# జపాన్ ప్రధాని పదవికి షిగెరు ఇషిబా రాజీనామా


(మొదటి తరువాయి)




అంశంపై సెప్టెంబర్ 8న చర్చించి నిర్ణయం తీసుకునేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వహించిన ఇషిబా.. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకునేందుకుగాను ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.

# మహేశ్ ఆత్మహత్యకు రేవంత్, సీతక్కదే బాధ్యత

(మొదటి తరువాయి)



ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు మహేశ్ భార్యకు ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. లేదంటే బాధితుని కుటుంబంతోపాటు, జీతాలందని కార్మికులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ ఆ?ధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకుడు రావినారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా కేటీఆర్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రాంత రాజకీయ చైతన్యానికి, పోరాట స్ఫూర్తికి నిలువెత్తు రూపమైన కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి అని పేర్కొన్నారు.

# నువ్వా.. నేనా?..

(మొదటి తరువాయి)



లెక్క.బీజేడీ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్ నుంచి నలుగురు, అకాలీదళ్, జడ్‌పీఎం, వీవోటీటీపీ నుంచి ఒక్కొక్కరు, అలాగే ముగ్గురు స్వతంత్ర ఎంపీలు ఇప్పటికీ తమ మద్దతు ఎవరికి అనేది స్పష్టంగా వెల్లడించలేదు. ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 781గా ఉంది, ఇందులో శిబు సోరెన్ మరణంతో సహా ఏడు ఖాళీలు ఉన్నాయి. బీజేడీకి చెందిన సస్మిత్ పాత్ర, బీఆర్ఎస్‌కు చెందిన కే సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అయితే, జేపీఎం, వీవోటీటీపీ ఎంపీలు మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.

**జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆప్ మద్దతు**

ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చిన ఆప్ తమ 10 మంది ఎంపీల మద్దతును జస్టిస్ రెడ్డికి ప్రకటించింది. 11 మంది సభ్యుల వైసీపీ రాధాకృష్ణకు మద్దతు ప్రకటించింది. ఇది రహస్య ఓటింగ్ కాబట్టి, ఇరు పక్షాలు క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఎన్నికలను రాజ్యాంగం వర్సెస్ ఆరెస్సెస్-బీజేపీ పోరుగా అభివర్ణిస్తున్న ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అని చెప్తూనే ఇతర రాజకీయ కారణాలను ప్రస్తావిస్తూ టీడీపీ, వైసీపీ, జనసేన ఎంపీలను లక్ష్యంగా చేసుకుని ఓట్లు అభ్యర్థిస్తున్నది. కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణికం ఠాగూర్ ఆదివారం వైసీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్ మిథున్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ.. మిమ్మల్ని జైలుకు పంపిన టీడీపీ, బీజేపీ అభ్యర్థికి ఓటేస్తారా? లేక రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాడుతున్న జస్టిస్ రెడ్డికి ఓటేస్తారా? అని ప్రశ్నించారు. ఫలితం ఎలా ఉన్నా, ఈ పోరులో విజయం సాధించాలని ఇండియా కూటమి పట్టుదలగా ఉంది. క్రాస్ ఓటింగ్ జరిగి తమకు విజయం లభిస్తుందని ధీమాగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 324 ఓట్లు వచ్చి ఓడిపోయినా.. ఓడిన అభ్యర్థికి లభించిన అత్యధిక ఓట్లు ఇవే అవుతాయి. 2002లో సుశీల్ కుమార్ షిండేకు 305 ఓట్లు లభించాయి. అప్పుడు గెలుపొందిన భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు వచ్చాయి. ఇది ఇప్పటివరకు జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యంత గట్టి పోటీ.

**మాక్ పోలింగ్‌లో అధికార, విపక్షాలు**

ఈసారి ఎన్డీయే అభ్యర్థికి 500 ఓట్లు దాటే అవకాశం లేదు. 2022 ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు తమ ఓట్లు వేయకపోవడంతో జగదీప్ ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు వచ్చాయి. ఆయన కంటే ముందు ఉపరాష్ట్రపతిగా ఉన్న ఎం వెంకయ్యనాయుడు 516 ఓట్లు పొందారు. బీజేపీ ఇప్పటికే తన ఎంపీలకు ప్రాధాన్యత ఓటింగ్ విధానంలో ఎలా ఓటు వేయాలో శిక్షణ మొదలుపెట్టింది. అటు, ప్రతిపక్షం సోమవారం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో మాక్ పోల్ నిర్వహిస్తున్నది. దీని తరువాత, పార్లమెంట్ అనెక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విందు ఇవ్వనున్నారు. ఓటర్లు తమ ప్రాధాన్యతలను గుర్తించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక పెన్నులను సరఫరా చేస్తుంది. ఓటర్లు తమ బ్యాలెట్ పేపర్‌ను ఈ ప్రత్యేక పెన్నుతో మాత్రమే గుర్తించాలి, వేరే ఏ సాధనాన్ని ఉపయోగించినా చెల్లని ఓటుగా పరిగణిస్తారు.

# గురుకులాలంటే ఎందుకంత చిన్నచూపు..

దుస్థితి అని హరీశ్‌రావు విమర్శించారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించమని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నేనే ఇకనుంచి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయయని అన్నారు.కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని హరీశ్‌రావు విమర్శించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024 కి పెంచిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను కేసీఆర్ అందించారని తెలిపారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కేసీఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని అన్నారు. ఇది మీ అసమర్థత పాలనకు మరో నిదర్శనమని పేర్కొన్నారుగురుకులాలంటే ఎందుకు మీకు అంత చిన్న చూపు అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడితప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించమని సూచించారు. తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# బీజేపీ బ్యాక్ ఆఫీస్‌గా ఈసీ?

(మొదటి తరువాయి)

స్పందించారు. 2023 మేలో కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్ల "భారీ తొలగింపు" జరిగిందని అన్నారు. ఫారమ్ 7 దరఖాస్తులను నకిలీ చేయడంతో వేలాది మంది ఓటర్ల హక్కులను తొలగించారని ఖర్గే వివరించారు. "ఫిబ్రవరి 2023లో ఒక కేసు నమోదైంది. దర్యాప్తులో 5,994 నకిలీ దరఖాస్తులు వెల్లడయ్యాయి. ఓటర్లను మోసం చేయడానికి జరిగిన భారీ ప్రయత్నానికి స్పష్టమైన సాక్ష్యం. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం నిందితులను పట్టుకోవడానికి సీఐడీ దర్యాప్తునకు ఆదేశించింది" అని ఆయన అన్నారు. దర్యాప్తునకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని ఎన్నికల సంఘం దాచిపెట్టిందని ఆరోపించారు. "ఓటు చోరీ" వెనుక ఉన్నవారికి ఎన్నికల సంఘం "కవచం"గా పని చేస్తోందని విమర్శించారు. ఓటు చోరీ వెనుక ఉన్నవారిని సమర్థవంతంగా రక్షించిందని ఖర్గే ఆరోపించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవస రాన్ని నొక్కిచెబుతూ దర్యాప్తునకు అవసరమైన సాక్ష్యాలను అడ్డుకున్నారనే ఆరోపణలపై ఈసీ ఉద్దేశ్యాన్ని ఆయన ప్రశ్నించారు. "ముఖ్యమైన ఆధారాలను ఈసీఐ అకస్మాత్తుగా ఎందుకు బ్లాక్ చేసింది? అది ఎవరిని రక్షిస్తోంది? ఈసీ.. బీజేపీ ఓటు చోరీ విభాగమా? సీఐడీ దర్యాప్తు ను పక్కదారి పట్టించడానికి బీజేపీ ఒత్తిడికి ఈసీఐ తలొగ్గుతోందా? వ్యక్తి ఓటు హక్కును కాపాడాలి. దేశ ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలి"అని ఖర్గే అన్నారు.

**ప్రధాని మోడీ అహం దేశానికి దెబ్బ**

జీఎస్టీ సంస్కరణల్లో తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోలేదని, ప్రధాని మోడీ అహం దేశాన్ని దెబ్బతీస్తోందని మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడంలో జాప్యంపై మోడీ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. పరోక్ష పన్నులను సరళీకరించాలని తాము నిరంతరం డిమాండ్ చేస్తోన్నామన్నారు. "గత ఎనిమిదేండ్లుగా మేము జీఎస్టీ సంస్కరణల కోసం పోరాడుతున్నాం. కానీ మోడీ ప్రభుత్వం ఆ విజ్ఞప్తులను ఎప్పుడూ అంగీకరించలేదు" అని ఖర్గే అన్నారు. మోడీ సర్కార్ అహం జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసిందని ఆరోపించారు. మోడీ విదేశాల్లో విదేశీ నాయకులను ప్రోత్సహించడం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇది భారతదేశ విదేశాంగ విధానానికి తప్పుడు ఉదాహరణగా నిలుస్తుందని హెచ్చరించారు. కేంద్రం పదే పదే నిర్లక్ష్యం చేసినప్పటికీ తాము ప్రజల సమస్యలను లేవనెత్తుతూనే ఉంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రాలకు ఐదేండ్లపాటు పూర్తిగా పరిహారం చెల్లించాలి కాంగ్రెస్ పార్టీ 2019, 2024 మ్యానిఫెస్టోలలో "సరళమైన,హేతుబద్ధమైన" పన్ను వ్యవస్థతో జీఎస్టీ 2.0ను ప్రతిపాదించిందని, జీఎస్టీ సమ్మతిని సరళీకరించాలని డిమాండ్ చేసిందని ఖర్గే అన్నారు. ఇది ఎంఎస్‌ఎంఈలు, చిన్న వ్యాపారాలను "తీవ్రంగా ప్రభావితం చేసిందని" చెప్పారు. 2005లో యూపీఏ ప్రభుత్వం జీఎస్టీ ఆలోచనను తొలిసారిగా ప్రవేశపెట్టిందని, 2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ దానిని వ్యతిరేకించిందని ఖర్గే గుర్తు చేశారు. "మోడీ జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారు. నేడు, అదే బీజేపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లను చేస్తోంది. సామాన్యుల నుంచి పన్ను వసూలు చేయడం గొప్ప విజయం అన్నట్టుగా ప్రస్తుత ప్రభుత్వం కపటత్వాన్ని ప్రదర్శిస్తోంది" అని ఆయన ఆరోపించారు. తక్కువ పన్ను రేట్ల కారణంగా ఆదాయం తగ్గే అవకాశమున్నందున 2024-25ని బేస్ ఇయర్‌గా తీసుకుని రాష్ట్రాలకు ఐదేండ్లపాటు పూర్తిగా పరిహారం చెల్లించాలని ఖర్గే డిమాండ్ చేశారు.

# బీసీ బిల్లుకు కేంద్రం అడ్డు

**కేసీఆర్ కుటుంబమంతా దొంగల ముఠానే**
**ఆయన పిలిస్తే కవిత వెళ్లదా?: మహేశ్‌గౌడ్**
**విపక్షాల కుట్రలు వెల్లడిస్తాం: పొంగులేటి**
**బీసీల కోసం రాహుల్ పోరాటం: సీతక్క**
**కేంద్రం మెడలు వంచుతాం: సురేఖ**



కామారెడ్డి,

గవర్నర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కేంద్రం తలచుకుంటే ఒక్క రోజులోనే రిజర్వేషన్లపై చట్టం తీసుకురావచ్చుని.. కానీ కాంగ్రెసకు ఎక్కడ పేరు వస్తుందోననే భయంతో అడ్డుకుంటోందన్నారు. కామారెడ్డిలో ఈ నెల 15న నిర్వహించనున్న బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ సన్నాహక సమావేశం ఆదివారం కామారెడ్డిలోని శుభం కన్వెన్షన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్.. ప్రధాని మోదీ, అమిత్‌షాలను ఒప్పించకపోవడం సిగ్గు చేటన్నారు. బీసీ బిడ్డలైన సంజయ్, ఎంపీ అర్వింద్ బిల్లుపై ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. గతంలో తాను చేసిన దేశ్‌ముఖ్ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. తాను సెక్యూరిటీ లేకుండా ప్రజల మధ్యకు వస్తాన ని.. బండి సంజయ్‌కి ఆ దమ్ముందా..? అని సవాల్ విసిరారు. రిజర్వేషన్లపై బీజేపీ బాగోతం బయటపెట్టడానికే కామారెడ్డిలో సభను నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారని తెలిపారు. 2లక్షల మందితో కేంద్రం కనువిప్పు కలిగేలా, బీసీల భవిష్యత్తు మలుపు తిప్పే విధంగా సభ ఉంటుందన్నా రు. దోచుకున్న సొమ్ము వాటాల పంపిణీలో తేడా వచ్చి.. కేసీఆర్ కుటుంబం బజారున పడి కొట్టుకుంటోందన్నారు. కాళేశ్వరం అవినీతిని కవితనే బయటపెట్టిందని తెలిపారు. కేసీఆర్ కుటుంబమంతా దొంగల ముఠా అని, కేసీఆర్ పిలిస్తే మళ్లీ కవిత వెళ్లదా..? అని ఆయన ప్రశ్నించారు.

## 2025 సెప్టెంబర్ 8, సోమవారం హైదరాబాద్




**మాసం-పక్షం**
భాద్రపద మాసం, కృష్ణపక్షం

**తిథి**
కృష్ణ ప్రథమి: సెప్టెంబర్ 7 రాత్రి 11:38 - సెప్టెంబర్ 8 రాత్రి 9:12
కృష్ణ ద్వితీయ: సెప్టెంబర్ 8 రాత్రి 9:12 - సెప్టెంబర్ 9 ఉదయం 6:29

**నక్షత్రం**
పూర్వాభాద్రపద: సెప్టెంబర్ 7 రాత్రి 9:41 -సెప్టెంబర్ 8 రాత్రి 8:02
ఉత్తరాభాద్రపద: సెప్టెంబర్ 8 రాత్రి 8:02 - సెప్టెంబర్ 9 ఉదయం 6:07

**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:31- 5:19
అభిజిత్ ముహుర్తం: 11:49 AM - 12:38 AM
అమృతకాలం: 11:46 AM - 1:15 PM

**అశుభ సమయాలు**
రాహుకాలం: 7:38 AM - 9:10 AM
యమగండం: 10:42 AM - 12:13 PM
గులికా: 1:45 PM - 3:17 PM
దుర్ముహూర్తం: 12:38 PM - 1:27 PM.
మరియు 3:04 PM - 3:53 PM
వర్జ్యం: 4:52 AM - 6:20 AM

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న కార్యక్రమం**



**ఆమనగల్, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న ఘనంగా సన్మానించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆమనగల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుంది. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరుకానున్నారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, పీఆర్ఓ పాషా ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఎంపికైన 26 మంది ఉపాధ్యాయులను వారి సేవల గుర్తింపుగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులుగా ఎంపికైనవారు తమ తమ మండలాల్లో విద్యారంగంలో విశేష సేవలందించిన వారు అని పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం నుండి హైమావతి (లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్), చందర్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), నరేష్ (అరబిందో హైస్కూల్), పుష్పాంజలి (ఎస్.జి.టి) ఎంపికయ్యారు. కడ్తాల్ మండలం నుండి కౌసల్య (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), రాజు (ఎక్వాయి పల్లి పాఠశాల), విష్ణు (కడ్తాల్ గ్రామర్ స్కూల్), జైసన్ (ప్రగతి హై స్కూల్) ఎంపికయ్యారు. తలకొండపల్లి మండలం నుండి మీనా కుమారి (జంగారెడ్డి పల్లి ఎస్.జి.టి), స్వాతి (అక్షర హై స్కూల్), లక్ష్మణ్ (విశ్వవిజేత హై స్కూల్), మణిపాల్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాంపూర్), పాండు (ఎంపీపీ ఎస్, చుక్కపూర్) ఎంపికయ్యారు.మాడుగుల మండలం నుండి ప్రభాకర్ రెడ్డి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొలుకులపల్లి), కళ (ఎంపీపీ ఎస్, కలకొండ), శ్రీనివాసులు (నవోదయ విద్యాలయము), వైకుత్తన్ (సెంట్ మేరీ హై స్కూల్) ఎంపికయ్యారు. కల్వకుర్తి మండలం నుండి మోహన్ (సరస్వతి శిశు మందిర్), శివకుమార్ (బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్), రాజేశ్వరి (టర్నికల్ ఎస్.జి.టి), వజ్రలింగం (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), అనంతరావు (లింగరావుపల్లి) ఎంపికయ్యారు. వెల్దండ మండలం నుండి రాజశేఖర్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), విష్ణువర్ధన్ (గొల్లోనిపల్లి), లచ్చిరాం (రామన్ కాన్వెంట్ స్కూల్, పెద్దాపూర్), అంజయ్య (తక్షశిల హై స్కూల్) ఎంపికయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల సేవలకు గౌరవం కలిగించడంతో పాటు, విద్యారంగంలో మరింత ఉత్తమ సేవలందించేందుకు ప్రోత్సాహం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పోలియో బాధిత బాలుడికి వీల్ చైర్ అందించిన హోప్ ఆఫ్ హంగర్



**ఆల్విన్ కాలనీ, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో నివసించే రుద్రతేజ (15) చిన్నతనం నుంచే పోలియో వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. ఈ బాలుడికి హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారు వీల్ చైర్ అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారి చేతులమీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, సేవా బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో ఉన్న యువత సమాజసేవలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు భాస్కర్, వాలి నాగేశ్వరరావు, మజర్, రవీందర్, మహేష్, బషీర్, సావిత్రి, హోప్ ఆఫ్ హంగర్ సభ్యులు వెంకటేశ్వరావు, డి. కృష్ణారావు, రవికిరణ్, మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం




**మిర్యాలగూడ, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టూ టౌన్ బస్టాండ్ ఎదురుగా బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆదేశాల మేరకు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుతూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టూ టౌన్ అధ్యక్షులు పెద్ద బోయిన వి.టి. యాదవ్ మాట్లాడుతూ, జీఎస్టీ స్లాబ్ రేట్లు తగ్గించడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిందని, మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాస్ రావు, కనపర్తి సత్య ప్రసాద్, జిల్లా నాయకులు హనుమంత్ రెడ్డి, సజ్జల నాగిరెడ్డి, ఎడ్ల రమేష్, లక్ష్మారెడ్డి, టూ టౌన్ జనరల్ సెక్రటరీ గుండ్లపల్లి శ్రీకాంత్, కంచుకొమ్ముల వేణు తదితరులు మోదీ నిర్ణయాలను ప్రశంసించారు. జీఎస్టీ తగ్గుదలతో ఆరోగ్య బీమా, సాధారణ బీమాలపై పన్ను మాఫీ వల్ల పేదలకు ఉపశమనం లభించిందని, రైతులకు మోదీ ప్రభుత్వం మేలు చేస్తోందని వారు పేర్కొన్నారు. మోదీ చరిష్మా, యువతలో ఆదరణ, అంతర్జాతీయ సంబంధాలు దేశానికి శుభప్రదంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఐల శ్రీను, రాంప్రసాద్, కార్యదర్శి రేణుక, దాసరాజు నరేష్, సత్యనారాయణ, యాదగిరి, కిరణ్, కడియం సైదులు, జంగిలి రవికుమార్, కొండేటి శేఖర్, బండారు ప్రసాద్, అప్పల పాండు, మేడి నవీన్, ఎడ్ల సృజన తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష

**– కార్యకర్తలకు సూచనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు**



**ఎలిగేడు, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండలంలోని శివపల్లి గ్రామంలో తన నివాసంలో ఆదివారం సుల్తానాబాద్ మండలానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో శాసనసభ్యుడు విజయరమణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్, సంఘాల భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులపై ప్రజల్లో నమ్మకం పెంచేలా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా చండీశ్వర్ యూత్ గణేష్ నిమజ్జనం

**–ఆరుట్లలో ఒగ్గు కళాకారుల విన్యాసాలతో నిమజ్జన ఉత్సవాలు**
**–లడ్డు వేలంలో రూ.82 వేలు మొదటి లడ్డు రూ.41 వేలు రెండవ లడ్డు పలికిన ధర**



**మంచాల,సెప్టెంబర్ 07 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆరుట్ల గ్రామానికి చెందిన చండీశ్వర్ యూత్ వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారులు సంప్రదాయ వేషాధారణతో వినూత్న విన్యాసాలతో కళాకారుల ఆట పాటలతో జనాలను అలరించారు లడ్డు వేలంపాటలో మొదటి లడ్డును రూ 82 వేలు రావుల బీరప్ప తీసుకోగా రెండవ లడ్డు 41 వేయి చిందం బుచ్చయ్య తీసుకున్నారు ఉత్సవాలను తిలకించడానికి ప్రజలు వేలాదిగా తరలి రావడంతో ప్రధాన రోడ్లు స్థంభించాయి.

## నేడు మండలంలో పర్యటించనున్న దామోదర రాజనర్సింహ..

**టేక్మాల్ సెప్టెంబర్ 07 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేడు టేక్మాల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోనీ బిటీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందిస్తాం

**మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భరోసా**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మిర్యాలగూడ నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అగ్రికల్చర్ ఏవోలు, ఏఈవోలు, సీఈఓలు తదితర అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బ్లాక్ మార్కెట్‌కు యూరియా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎమ్మెల్యే, కేంద్రం యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందుల్లోకి నెట్టే కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అవసరమైన యూరియాను నేరుగా రైతులకు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ౖతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని పేర్కొన్న ఎమ్మెల్యే, రైతుల పక్షాన నిలిచి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఘన సన్మానం

**కరీంనగర్ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**




**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. జన సైన్యం దినపత్రిక రిపోర్టర్ గుంటపల్లి స్వామి, ఎస్.వి.బి.సి మీడియా ప్రతినిధి రమేశ్, విలేఖరి శ్రీనివాస్, నీలగిరి ఎక్స్‌ప్రెస్ విలేఖరి బొడ్ల శ్రీరాములు తదితరులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందించి గౌరవం చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, సెక్రటరీ సుద్దాల వెంకటేష్ పాల్గొని పాత్రికేయుల సేవలను ప్రశంసించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## బొప్పాయి ధరను కిలో 7 రూపాయలకు, క్వాలిటీ బొప్పాయి 8 రూపాయలు ధర

**ఆదేశాలు జారీ చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్**



**రైల్వే కోడూరు, సెప్టెంబర్ 07**
అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో గత రెండు రోజులుగా బొప్పాయి రైతులు ధర విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మనందరికీ తెలిసిన విషయమే! అయితే అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు సోమవారం నుండి బొప్పాయి కిలో ఏడు రూపాయలు, క్వాలిటీ బొప్పాయి 8 రూపాయలుగా వ్ నిర్ణయించడం జరిగిందనీ కావున బొప్పాయి వ్యాపారస్తులు ఈ రేట్లను దృష్టిలో ఉంచుకొని రైతుల వద్ద నుండి కొనుగోలు చేయాలని రైల్వేకోడూరు మండల తహసిల్దార్ అమర్నాథ్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## స్టార్ యూత్ అధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు, నిమజ్జనము



**ఆమనగల్,సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో స్టార్ యూత్ అధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మండపం వద్ద అన్నప్రసాద వితరణ చేసిన అన్నదాత జక్కన్ మహేష్ కు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమానికి సంఘ సేవకులు పాపిశెట్టి రామ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు సహాయ సహకారాలు అందజేసింది పెద్దలకు సన్మానించారు. అనంతరం గ్రామంలో సాంస్కృతిక భజనలు భక్తి పాటలతో కోలాటాలు మహిళలు బతుకమ్మ పాటలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తిశ్రద్ధలతో గణనాధుని నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ సభ్యులు పానుగంటి శివ కూమార్, చంద్రల ప్రవీణ్ కుమార్, దోనాదుల శ్రీను, శ్రీపాతి సంతోష్ రెడ్డి, అజీ పాషా, మహేందర్, యాదగిరి, మధు, జక్కన్ మహేష్, గ్రామ పెద్దలు మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన డిఎస్పి :కే శివరామిరెడ్డి






**నల్లగొండ, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో మొహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జన్మదినం సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి ప్రారంభించారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రవక్త కరుణ ,మానవత్వం ,సత్యనిష్టలను స్మరించారు యువత ప్రవక్త అడుగుజాడల్లో నడిచి సేవ చేయాలని సూచించారు కమిటీ 15 సంవత్సరాలుగా ప్రతి ఏడాది రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ప్రమాదాల బారిన పడిన ,రక్తం అవసరం ఉన్న రోగులకు రక్తాన్ని అందించి రక్త దాతలు గా నిలుస్తున్నారని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో 79 మంది రక్తదానం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్పి మల్లారెడ్డి, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,మిలాద్ కమిటీ అధ్యక్షుడు. ఎండీ మసీయుద్దీన్. కార్యదర్శి సయ్యద్ హబీబ్ ఉద్దీన్ అబిద్. ఎండి అలీముద్దీన్ రెసూరర్, అహ్మద్ ఇమ్రాన్ హుస్సేన్ ముషీద్, జాయింట్ సెక్రటరీ, హబ్బే మహమ్మద్ వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ సమీవుల్లాన్ ఖద్రే, సయ్యద్ ఇర్ఫాన్, డాక్టర్ AA .ఖాన్.జునైద్ షాహమే, ముఖీద్ , సయ్యద్,సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణనాథుల నిమజ్జనం

**కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార యంత్రాంగం, నిర్వాహకులకు ధన్యవాదాలు: కేఎల్ఆర్**



**( మహేశ్వరం సెప్టెంబర్ 07: నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ సహా దేశవ్యాప్తంగా మహా గణపతుల నిమజ్జనాలు ప్రశాంతంగా ముగిశాయని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఖైరతాబాద్, బాలాపూర్ గణేషులకు ప్రపంచస్థాయి విశిష్టత ఉండటం వల్ల... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా లోటుపాట్లు లేకుండా శోభాయాత్రకు పోలీసులు, అధికార యంత్రాంగం కృషి చేసిందని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా విఘ్నేశ్వరుల నిమజ్జనాలకు ప్రత్యేక నిఘా పెట్టి బందోబస్తు ఏర్పాట్లకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారు. స్వయంగా ట్యాంక్ బండ్ వద్ద గంగమ్మ ఒడికి చేరుతున్న లంబోదరుల రద్దీని పర్యవేక్షించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. శోభాయాత్ర, నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో చేసేందుకు సహకారించిన ప్రజలకు, పోలీసులు, ట్రాఫిక్, మున్సిపల్ సిబ్బంది, పలు అధికార యంత్రాంగాలకు కిచ్చెన్న కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఏ పండుగనైనా... ఐకమత్యంగా జరుపుకుని శాంతికి కృషి చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి – విజ్ఞప్తి చేశారు.

# నేడు ఛలో కందుకూర్

**- పెన్షన్ దారుల మహాసభకు ఎంఆర్పీఎస్ పిలుపు**



**మహేశ్వరం, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల హక్కుల కోసం మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 8న మధ్యాహ్నం 12 గంటలకు కందుకూర్ నియోజకవర్గ కేంద్రంలో పెన్షన్ పెంపు కోసం మహాసభ నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో మహేశ్వరం మండలం, గట్టుపల్లి, కల్వకోల్ గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆవరణలో చైతన్య సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఆర్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై, పెన్షన్ హక్కులపై ప్రజలను చైతన్యపరిచారు. పెన్షన్ పెంపు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి 22 నెలలు గడిచినా అమలు చేయకపోవడం పేద వర్గాలపై ద్రోహమని, లక్షలాది పెన్షన్ దారులతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. చేయూత పెన్షన్ రూ.4,000కి, వికలాంగుల పెన్షన్ రూ.6,000కి పెంచుతామని చెప్పిన మాటను నిలబెట్టుకోకపోతే, ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మహేందర్ మాదిగతో పాటు పెన్షన్ దారులు పెంజర్ల నరసింహ, శివరాజ గౌడ్, బక్కని సత్తయ్య, శాంశిరీ సునీల్, ఎర్ర యాదమ్మ, కొండని భూదేవి, పెంజర్ల సాయిలమ్మ, కటికే అండాలు తదితరులు హాజరై సంఘీభావం తెలిపారు.

## పిసిసి అధ్యక్షునిగా మహేష్ కుమార్ ఏడాది పూర్తి...

**-సత్కరించిన శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ దంపతులు....**



**అంబర్ పేట్, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పిసిసి అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తిచేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ దంపతులు మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ దంపతులు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులుగా పదవీ బాధ్యతలను చేపట్టిన ఏడాదిలోగా మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఒకవైపు ఎమ్మెల్సీగా స్వచ్ఛ సభలలో ఆ పదవికి న్యాయం చేస్తూనే మరోవైపు, పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై మోపిన భారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజలలోకి తీసుకెళ్లడంలో మహేష్ కుమార్ గౌడ్ సఫలమయ్యారని అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమలు చేసిన విధానాన్ని మహేష్ కుమార్ గౌడ్ ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతమయ్యారని శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ దంపతులు అన్నారు.

## హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**-ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది**
**-నీలా మధుసూదన్ గుప్తా**



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 07 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. సంఘ అధ్యక్షులు నీలా మధుసూదన్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు, సంఘ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం హస్తినాపురం పరిధిలోని ఆర్యవైశ్య ఉపాధ్యాయులకు, విశ్రాంతి ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు, మెమెంటోలు అందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు నీలా మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తర బాధ్యత గురువులదేనని పేర్కొన్నారు. అలాంటి గురువుల సేవలను గుర్తించి గౌరవించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం హస్తినాపురం ఆర్యవైశ్య మహాసభ తరఫున ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.విశ్రాంతి ఉపాధ్యాయులు మునుగొటి యాదయ్య గుప్తా, తోట సుధాకర్ గుప్త, శంకరయ్య గుప్త మాట్లాడుతూ విద్యతోనే వ్యక్తి జీవితంలో వెలుగులు నింపవచ్చని, విద్య నేర్పిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎప్పటికీ మరవకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వెంకటయ్య గుప్త, వి. సుధాకర్ గుప్త, ఎస్. శ్రీనివాస్, జీ. కవిత, దీప, కే. శంకరయ్య గుప్త, ఆశారాణి, యువజన విభాగం అధ్యక్షులు కొమిరిశెటి గణేష్ గుప్త పాల్గొన్నారు. అలాగే సంఘ సభ్యులు నాగబంటి శ్రీనివాస్ గుప్త, సముద్రాల శ్రీనివాస్ గుప్త, ఎం. రాజు గుప్త, ఎన్. వెంకటేష్ గుప్త, వై. రవి గుప్త, ఆలంపల్లి నారాయణ గుప్తా, వి. సురేష్ గుప్త తదితరులు హాజరై కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చారు.

## ప్రజా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి


**సిపిఐ రాష్ట్ర నాయకుడు ఎం బాల నరసింహ**



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: నగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలు ఇందిరమ్మ అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజా సంఘాలు, సిపిఐ శ్రేణులు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, వాటిని సరిచేయకపోతే అన్ని మండల కేంద్రాల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులు ముందుంటారని, కానీ కొల్లాపూర్‌లో మాత్రం ఎన్నికల సమయంలో మాత్రమే అవసరమై, తర్వాత పట్టించుకోని తీరు మంత్రుల నుంచి కనిపిస్తోందని విమర్శించారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని, లేకపోతే విడతలవారీగా ప్రభుత్వంపై ప్రజల తరఫున పోరాటం తప్పదని స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలం ఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు, కౌన్సిల్ సభ్యులు కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, శంకర్ గౌడ్, బిజ్జా శ్రీను, బండి లక్ష్మీపతి, శివశంకర్, రవీందర్, తుమ్మల శివుడు, మల్లేష్, పరశురాములు, గడ్డం శ్రీను, గోపాల్, మధు గౌడ్, నరేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక,కళా రంగాన్ని భావితరాలకు అందించాలి





### తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు ఈగ మల్లేశం



**హన్మకొండ, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సాంస్కృతిక కళా రంగాన్ని భావితరాలకు అందించేందుకు కళాకారులను ప్రోత్సహించాలని తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో హన్మకొండ నగరంలోని కాళోజీ కళా క్షేత్రం ఆడిటోరియంలో జరిగిన కాకతీయ కళా వైభవం నవరస కళా పురస్కార అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాల కార్యక్రమానికి తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు కళాకారులను ఆదుకోవాలని వారు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 43 కులాల సంచార జాతుల వారు తమ తమ కళా వృత్తుల మీద ఆధారపడి ఉన్నటువంటి కుటుంబాలను గత ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్న హామీని నెరవేర్చలేదు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారికి పెన్షన్ సౌకర్యం కల్పించి, మరియు కనీసం సొంత ఇల్లు లేని కళాకారులను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
తాను గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కళాకారులను ప్రోత్సహిస్తూ కళామండలి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కళాకారులను అన్ని విధాల ఆదుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గాయత్రి పీఠాధిపతులు శ్రీకాతేంద్ర శర్మ మరియు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నిర్వాహకులు ఈగ మల్లేశం ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన కళాకారులు , కళాకోవిధులు, కళాభిమానులు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దీపిక హాస్పిటల్ గుర్తింపు రద్దు చేయాలి

**– గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జగిత్యాల జిల్లాకు చెందిన ఓ యువతి అనారోగ్యంతో కరీంనగర్ కేంద్రంలోని దీపిక హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరిన సమయంలో, ఆసుపత్రి సిబ్బందిలోని ఓ కాంపౌండర్ అర్ధరాత్రి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడని మీడియా వర్గాల్లో వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, బాధితురాలిపై జరిగిన అఘాయిత్యానికి బాధ్యుడైన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీపిక హాస్పిటల్ యాజమాన్యం పేషెంట్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, బాధితురాలికి సరైన చికిత్స అందించకపోవడం, ఆసుపత్రిలో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి గుర్తింపును రద్దు చేసి, యాజమాన్యంపై కూడా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని ఆసుపత్రుల గుర్తింపులను రద్దు చేయాలన్న డిమాండ్లు ఇప్పటికే జిల్లాలో వినిపిస్తున్నాయి.

## నూతన ఎస్సై మధుకర్‌ను సన్మానించిన నా నేస్తం ట్రస్ట్



**ఎలిగేడు, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలిగేడు పోలీస్ స్టేషన్‌కు ఇటీవల నియమితులైన ఎస్ఐ ఎల్ మధుకర్‌ను ఆదివారం నా నేస్తం ట్రస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖతో సమన్వయం కొనసాగించాలని ట్రస్ట్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు. ప్రజాసేవలో పోలీస్ శాఖ పాత్రను ప్రశంసిస్తూ, నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రహణాలు సహజ ఖగోళ పరిణామాలు

**– శాస్త్రాన్నే నమ్మాలి: గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
'చంద్ర గ్రహణాలు, సూర్య గ్రహణాలు అనేవి కేవలం ఖగోళంలో జరిగే సహజ మార్పులు మాత్రమే. ప్రజలు వీటిని భయాందోళనలతో కాకుండా విజ్ఞాన దృష్టితో పరిగణించాలి" అని తపస్విని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగవరం రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "శాస్త్రజ్ఞులు చెప్పే విషయాలు, పండితులు చెప్పే విషయాల మధ్య తారతమ్యాన్ని విశ్లేషించి, అనుమానాలను తొలగించుకోవాలి. విద్యావేత్తలు ఎప్పుడూ 'నలుగుట్లో నారాయణ, అందట్లో గోవింద' అనే స్థితిలో ఉండకూడదు. శాస్త్రమంటే కేవలం ప్రాక్టికల్‌గా నిరూపించబడిన నిజం. విశ్వాసాలు, నమ్మకాలు శాస్త్రీయ ఆలోచనలకు వర్తించవు. కాబట్టి నిజాన్ని పాటించడం, విజ్ఞానాన్ని అనుసరించడం సమాజానికి మేలు చేస్తుంది" అని స్పష్టం చేశారు.

## చాగలమర్రి లో ఘనంగా మిలాద్ ఉన్ నబి పండగ మహోత్సవం




**చాగలమర్రి సెప్టెంబర్ 07**
మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని ముస్లిం సోదరులు చాగలమర్రి పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువు ఆధ్వర్యంలో స్థానిక పెద్దమకానం మసీదు నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా ముస్లిం సోదరులు ఆశారే షరీఫ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మసీదులో నిర్వహించిన కార్యక్రమంలో మత గురువు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని ముస్లిం సోదరులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రవక్త చూపిన బాటలో నడిచి పేదలకు తోచిన విధంగా దానధర్మాలు చేయాలన్నారు. క్రమం తప్పకుండా ఐదు పూటలా నమాజ్ ఆచరించాలన్నారు. అనంతరం మసీదులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు ముతవల్లి ఖాజి మహమ్మద్ గౌస్ , ఖాజి మహమ్మద్ కమరుద్దీన్ , ఖాజి మహమ్మద్ గౌస్ , ఖాజి మహమ్మద్ హుస్సేన్ , ఖాజి మహమ్మద్ హేతరిన్ , ఖాజి మహమ్మద్ ఫయాజ్ , ఖాజి ఇంతియాజ్ , ఖాజి మున్నా , ఖాజి గౌస్ పీర్ , తదితరులు పాల్గొన్నారు.

### లేమూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జనారెడ్డి



**( మహేశ్వరం సెప్టెంబర్ 07:నిలగిరి ఏక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం లేమూరు గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ పంచాయతీ రాజ్ & గ్రామీణ నీటి సరఫరా మంత్రి,మొదటి తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కుందూరు జనారెడ్డి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,భక్తులు కూడా ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లేమూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసుకున్న జనారెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని లేమూరు గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా మంత్రి, తొలి తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా సేవలందించిన కుందూరు జనారెడ్డి ఈరోజు సందర్శించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, భక్తులు స్వామివారి దర్శనంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## గ్రహణాలు సహజ ఖగోళ పరిణామాలు

**–శాస్త్రాన్నే నమ్మాలి: గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
"చంద్ర గ్రహణాలు, సూర్య గ్రహణాలు అనేవి కేవలం ఖగోళంలో జరిగే సహజ మార్పులు మాత్రమే. ప్రజలు వీటిని భయాందోళనలతో కాకుండా విజ్ఞాన దృష్టితో పరిగణించాలి" అని తపస్విని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగవరం రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "శాస్త్రజ్ఞులు చెప్పే విషయాలు, పండితులు చెప్పే విషయాల మధ్య తారతమ్యాన్ని విశ్లేషించి, అనుమానాలను తొలగించుకోవాలి. విద్యావేత్తలు ఎప్పుడూ 'నలుగుట్లో నారాయణ, అందట్లో గోవింద' అనే స్థితిలో ఉండకూడదు. శాస్త్రమంటే కేవలం ప్రాక్టికల్‌గా నిరూపించబడిన నిజం. విశ్వాసాలు, నమ్మకాలు శాస్త్రీయ ఆలోచనలకు వర్తించవు. కాబట్టి నిజాన్ని పాటించడం, విజ్ఞానాన్ని అనుసరించడం సమాజానికి మేలు చేస్తుంది" అని స్పష్టం చేశారు.

## ఆరోగ్య మిత్ర కుటుంబాన్ని పరామర్శించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానకొండూరు మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఆరోగ్య మిత్ర గాలిపల్లి ఆంజనేయులు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. జగ్గయ్యపల్లి సమీపంలోని వ్యవసాయ బావిలో పడి ప్రాణాలు కోల్పోయిన ఆంజనేయులు కరీంనగర్ ఆసుపత్రిలో ఆరోగ్య మిత్రగా సేవలందిస్తున్నారు.ఆయన మృతికి దిగ్భ్రాంతి చెందిన రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు అధికారులు, ఫీల్డ్ స్టాఫ్, డీసీలు, డీఎంలు, టీమ్ లీడర్లు, ఆరోగ్యమిత్రాలు ఆదివారం లింగాపూర్ గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా రూ. లక్ష 10 వేలు ఆర్థిక చేయూత అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జనరల్ మేనేజర్ డా. బి నరేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్లు, జిల్లా మేనేజర్లు, టీమ్ లీడర్లు, ఆరోగ్యమిత్రాలు పాల్గొన్నారు. మృతుడి సేవలను గుర్తించి, కుటుంబానికి అండగా నిలిచిన ట్రస్టు చర్య ప్రజల మనసులను తాకింది.

## పదవీ విరమణ చేసిన చిక్కుడు రాజయ్యకు ఘన సన్మానం



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ట్రెజరీ శాఖలో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా 40 సంవత్సరాలు సేవలందించి పదవీ విరమణ చేసిన చిక్కుడు రాజయ్యను టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సేవా భావంతో వృత్తినే దైవంగా భావించిన ఆదర్శప్రాయ ఉద్యోగిగా రాజయ్య గుర్తింపు పొందారని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘ కార్యకర్తగా రాజయ్య చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన విలువలు, అనుభవం సమాజానికి ఉపయోగపడతాయని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, జిల్లా డిటిఓ నాగరాజు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, మోసం అంజయ్య, డాక్టర్ అరవింద్ రెడ్డి, రామ్మోహన్, కోట రామస్వామి, మారుపాక రాజేష్ భరద్వాజ్, గూడ ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ అజ్జరుద్దీన్, శ్రీనివాస్, కోమరయ్య, నర్సయ్య, కోండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున చేరికలు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల నమ్మకాన్ని పొందుతున్నాయని, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల ఏర్పాటుకు భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయని, బుగ్గారం మండలానికి చెందిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన మంత్రి లక్ష్మణ్



**జగిత్యాల, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జగిత్యాల జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం-2025 సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, వారు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని ప్రశంసించారు. ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితమవకుండా, విలువల బోధనలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# చేతివ్రాతకు పూర్వ వైభవం

కరీంనగర్ కలెక్టర్ వినూత్న ప్రయోగం



**కరీంనగర్, సెప్టెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు వినూత్నంగా ఇంగ్లీష్ చేతివ్రాత పోటీలు నిర్వహించారు. శతాబ్దాలుగా విలువైనదిగా భావించిన చేతివ్రాతకు మళ్లీ ప్రాధాన్యం కల్పిస్తూ, విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు సెలవు చెప్పేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో పెన్సిల్, పెన్ పట్టే చేతులు మొబైల్, కంప్యూటర్ వాడకంతో వ్రాయడం దాదాపుగా మరచిపోతున్న ఈ తరుణంలో, విద్యార్థులకు చేతివ్రాత వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తుచేస్తూ కలెక్టర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల్లో శ్రద్ధ, సహనం, క్రమశిక్షణ పెంపొందించడంతో పాటు, మతిమరుపు వంటి సమస్యలను నివారించడంలో కూడా చేతివ్రాత దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెడ్-ఎడ్ ఒలింపియాడ్, స్పెల్-బీ వంటి పోటీలతో పాటు, పారమిత విద్యాసంస్థల సహకారంతో చేతివ్రాత పోటీలు నిర్వహించారు. ఆగస్టు 20న పాఠశాల స్థాయి పోటీలు, ఆగస్టు 25న మండల స్థాయి పోటీలు నిర్వహించి, 16 మండలాల నుండి 584 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 48 మందిని జిల్లా స్థాయి తుది పరీక్షకు ఎంపిక చేశారు. సెప్టెంబర్ 7న పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జిల్లా స్థాయి వ్రాత పరీక్షలు ఘనంగా జరిగాయి. సెప్టెంబర్ 15న కలెక్టరేట్‌లో అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించనున్నారు. రెండు విభాగాల్లో మొదటి బహుమతిగా రూ.5000, రెండవ బహుమతిగా రూ.4000, మూడవ బహుమతిగా రూ.3000, నాలుగవ బహుమతిగా రూ.2000, ఐదవ బహుమతిగా రూ.1000 చొప్పున అందించనున్నారు. ప్రతి విభాగంలో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులు, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించనున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికారులు, ఉద్యోగులు కూడా పోటీల్లో పాల్గొనడం విశేషం. కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు వ్రాత పరీక్షకు హాజరై విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు.

## గణపతి నవరాత్రులు, నిమజ్జనం విజయవంతం



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు అత్యంత శోభాయమానంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే, లక్ష్మి కిరణ్ తదితర అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ నిర్వహించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినందుకు అభినందనలు తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేసిన గ్రానైట్ సంస్థల యజమానులు వేణుగోపాల్ కార్వా, రాచకొండ తిరుపతి గౌడ్‌ల సేవలను ప్రశంసించారు. సోమవారం జరగనున్న మిలాద్ ఉన్ నబీ వేడుకలు కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, దండి రవీందర్, బొబ్బిలి విక్టర్, అస్థాపురం రమేష్, కుర్ర పోచయ్య, మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

– తాటికొండ శంకర్



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కన్వీనర్ తాటికొండ శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ఈ వైఫల్యాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామ పంచాయతీలకు కేంద్ర నిధులు రాకుండా, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని ఆరోపించారు. వీధిలైట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలకూ నిధుల కొరత ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో మంథని నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్ట మధు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, రాబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, మాజీ ప్రజాప్రతినిధులు మేకల సంపత్ యాదవ్, కొట్టె భూమయ్య, కొండ వెంకటేష్, ఆకుల కుమార్, రాచకొండ రవి, పెండ్లి నారాయణ, ఎరుకల నంబయ్య, పల్లె నారాయణ, తోడేటి రాజేశం, జంజర్ల రాజయ్య, ఆకుల రమేష్, తోట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో అభివృద్ధిపై నిర్లక్ష్యం

## బీజేపీ నేతల ఆగ్రహం



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులోని అంబేద్కర్ కాలనీలో వరద కాలువ సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు విమర్శించారు. చిన్న వర్షానికే వరద ప్రవాహం పెరగడం, మురుగు కాలువలు పొంగిపొర్లడం అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మున్సిపాలిటీకి మూడు కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంట్ నిధులు వచ్చినప్పటికీ, వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టకపోవడం దారుణమని అన్నారు. ఇంటి పన్నుల వసూలులో రాష్ట్రంలో ముందున్న మున్సిపాలిటీ, ప్రజలపై ఖర్చు చేయడంలో మాత్రం వెనుకబడుతోందని ఎద్దేవా చేశారు. మూడు కోట్ల నిధుల వినియోగంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా బీజేపీ తరఫున నిరసన కార్యక్రమాలు, వినతిపత్రాలు ఇచ్చినా మున్సిపల్ అధికారులలో చలనం లేదని విమర్శించారు. తక్షణమే అభివృద్ధి పనులు ప్రారంభించకపోతే, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బచ్చు శివన్న, గిరవేన విజేందర్, ఉడుగుల మహేందర్, వేముల జగన్, ఎగ్గని చందు, ఆకుల పోషయ్య, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్, అంబేద్కర్ కాలనీ ప్రజలు కనుమల లక్ష్మి, సులోచన, అశ్విని, భోగం లక్ష్మి, ఓదేన్న, శోభ, విమల, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి కృషి చేస్తాం

## – అమరావతి లక్ష్మీనారాయణ



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉత్తర తెలంగాణ జిల్లాల ఆర్యవైశ్య ప్రతినిధుల సమావేశం కరీంనగర్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కమ్యూనిటీ హాల్లో కన్నా కృష్ణ అధ్యక్షతన జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి నిరుపేద ఆర్యవైశ్యులకు చేయూత అందించేందుకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులను గెలిపించేందుకు తాను ముందుండి కృషి చేస్తానని మహాసభ అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ ప్రకటించారు. సోషల్ మీడియాలో మహాసభపై అవాకులు చవాకులు పేలుతున్న ఓటు హక్కు లేని వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. 33 జిల్లాల్లో మహాసభ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి సస్పెండ్ చేస్తే, రాష్ట్ర స్థాయిలోనూ అదే అమలు చేస్తామని తెలిపారు. మహాసభ ఆస్తుల నుండి 40% వాటాను తెలంగాణ తరఫున సాధించామని, ఉప్పల్ బాగాయతులో ఐదెకరాల స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో భవన సముదాయాల నిర్మాణానికి కార్యాచరణ చేపట్టామని వివరించారు. తాను అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని, ఆరోపణలు చేస్తున్నవారు నిరూపించలేకపోతే మహాసభ చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణ ప్రతినిధుల డిమాండ్ మేరకు రాబోయే మహాసభ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసేలా కృషి చేస్తామని ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు గుర్తింపు ఇవ్వాలని, భవిష్యత్తులో మున్సిపల్, మార్కెట్, దేవాలయ కమిటీల్లో చైర్మన్ పదవులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో నలమాస కాంతయ్య, వందేటి అశోక్, ముక్త శ్రీనివాస్, రేణిగుంట్ల గణేష్, పడగంటి శ్రీనివాస్, తడుపునూరు కరుణాకర్, చిట్టిమల్ల శ్రీనివాస్, చిదుర సురేష్, ఆగిరి వెంకటేష్, శివనాధుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 33 జిల్లాల ప్రస్తుత, మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నీటి సరఫరా సమస్యకు పరిష్కారం

## – మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో మాజీ మేయర్



**కరీంనగర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భగత్ నగర్ క్రేజీ కార్నర్ వద్ద వాల్ లీకేజీతో నీటి సరఫరా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మూడు డివిజన్ల ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ, నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో మరమ్మతు పనులు పూర్తి చేశారు. పాత వాల్ స్థానంలో కొత్త వాల్ వేయించి సమస్యను పరిష్కరించారు. అదే రోజు మిలాద్ ఉన్ నబీ సందర్భంగా గోదాంగడ్డలో జైబూన్, ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సునీల్ రావు, ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాతృమూర్తియే నా మొదటి గురువు..

## -జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.మారుతి



**పత్తికొండ సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాతృమూర్తి నా మొదటి గురువు అని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు గ్రహీత ఎం మారుతి అన్నారు ఆదివారం పత్తికొండ మండలం పరిధిలోనే పులికొండ గ్రామంలో ప్రాథమిక ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మారుతి కి గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ స్థాయి అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన పులికొండ గ్రామంలో గత ఎనిమిది సంవత్సరాలుగా విధుల పట్ల అంకితభావం, పేద విద్యార్థుల విద్యా అభ్యున్నతికి కృషి చేశామన్నారు. నీతి నిజాయితీ, కష్టపడి పనిచేసే గుణం తన మాతృమూర్తి నుంచే నేర్చుకున్నానని తెలియజేశారు"మాతృమూర్తి తన మొదటి గురువు అని అన్నారు". తన మాతృమూర్తికి ఈ జిల్లా స్థాయి అవార్డు అంకితమిస్తూ పాదాభివందనం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కావడానికి గల కారణం తన పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు యొక్క అంకితభావం అని తెలియజేశారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను తిప్పికొట్టాలి

## – టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు కే సూర్యం




**గోదావరిఖని, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: టీయూసీఐ పెద్దపెల్లి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్ అధ్యక్షతన గోదావరిఖనిలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కే సూర్యం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయడం కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్‌లో పని గంటల పెంపు అత్యంత ప్రమాదకరమని, తెలంగాణ ప్రభుత్వం 12 గంటల పని 282 జీవోను అమలు చేయడం దాని ప్రభావమేనని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్నట్టు చెబుతూ, అదే విధానాలను అమలు చేయడం సరికాదన్నారు. పాశమైలారం శిగాచి పరిశ్రమలో 56 మంది కార్మికుల మృతికి ఈ విధానాలే కారణమని ఆరోపించారు. కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ హక్కులను యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ఉల్లంఘిస్తున్నాయని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు గుడ్లప్పగించి చూస్తున్నాయని విమర్శించారు. 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం తీర్పును ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ జీవోలను సవరించకపోవడాన్ని ప్రశ్నించారు. కార్మిక వర్గం ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీయూసీఐ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, మార్త రాములు, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, పుల్లూరి నాగభూషణం, తూళ్ళ శంకర్, చిలుక రాజు, మాటేటి పోషం, మాట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ కేటాయింపు వెనక్కి తీసుకోవాలి

## – ఏబీవీపీ డిమాండ్




**హుస్నాబాద్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక ఎస్సీ గర్ల్స్ (ప్రీమెట్రిక్) హాస్టల్‌ను ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కేటాయించడంపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి భీమగోని చరణ్ మాట్లాడుతూ, ఎస్సీ గర్ల్స్ హాస్టల్ అనేక సంవత్సరాలుగా పేద, మధ్యతరగతి మహిళా విద్యార్థులకు ఆశ్రయంగా నిలుస్తోందని, ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హాస్టల్ నిర్మాణం పూర్తయ్యే వరకు అద్దె హాస్టల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు వసతి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు రాజు, సంయుక్త కార్యదర్శి అంజి తదితరులు పాల్గొన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి నూతన వసతులు కల్పించడమే అభివృద్ధి అని ఏబీవీపీ నేతలు స్పష్టం చేశారు.

# గురు పూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని

## ఉపాధ్యాయుల సేవలకు ఘన సత్కారం




**వరంగల్ పశ్చిమ, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్, శ్రీ రాఘవేంద్ర మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రైవేట్ ఉపాధ్యాయుల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులను సత్కరించి అవార్డులు అందజేశారు. ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం అంటే రాబోయే తరానికి సన్మానం చేసినట్లేనని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రైవేట్ టీచర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేదరికంలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూరేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి అనిల్ కుమార్, కూర వెంకట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునహరి శేషు, కూరపాటి రమేష్, ముజీద్ కమిటీ సభ్యులు డోలి రాజు, ముకుందం, జిల్లా అధ్యక్షులు ప్రకాష్, చంద్ర మోహన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాపర్తి సుజాత, అస్మా బేగం, అనిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసే భాగ్యం

## లయన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ




**కమాన్‌పూర్, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించడంలో లయన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ముందుండిందని క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి తెలిపారు. హైదరాబాద్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెసిడెంటల్ అకాడమీ 2025 సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లక్డికాపూల్ హాంప్షైర్ ప్లాజా హొటల్‌లో జరిగిన ఈ సమావేశంలో సేవా కార్యక్రమాల నిర్వహణ, ప్రజల్లోకి లయన్స్ క్లబ్ సేవలను ఎలా తీసుకెళ్లాలన్న అంశాలపై లయన్స్ ప్రముఖులు, జిల్లా గవర్నర్లు, కోఆర్డినేటర్లు సూచనలు చేశారు.

# బంగారం పేరుతో మోసం, ఏడుగురు అరెస్ట్

**బాపట్ల, సెప్టెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మించి, కర్ణాటకకు చెందిన వ్యాపారుల నుంచి రూ. 14 లక్షలు దోచుకున్న ఏడుగురు సభ్యుల ముఠాను బాపట్ల జిల్లా చీరాల పోలీసులు అరెస్టు చేశారు. ఈపురుపాలెం పరిధిలో జరిగిన ఈ ఘటనలో, నిందితులు వ్యాపారులను పొలంలోకి తీసుకెళ్లి కత్తులతో బెదిరించి నగదు దోచుకున్నారని పోలీసులు తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సీసీ కెమెరాలు, ఐటీ కోర్ సహాయంతో నిందితులను కర్నూలు జిల్లా దోర్నాల వద్ద గుర్తించి పట్టుకున్నారు. వారి నుంచి రూ. 14 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కర్ణాటకకు చెందినవారని, నాలుగు నెలలుగా ఈ మోసానికి పన్నాగం పన్నినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

## బిజినెస్

# బంపర్ ఆఫర్..

**మారుతి వ్యాగన్ఆర్ రూ.60,000 వరకు తగ్గింపు.. కారు ధర ఎంతో తెలుసా?**



మీరు రాబోయే కాలంలో కొత్త హ్యాచ్‌బ్యాక్ కొనాలని ప్లాన్ చేస్తుంటే మారుతి సుజుకి వ్యాగన్ఆర్ మీకు మంచి ఎంపిక కావచ్చు. ఈ నెలలో అంటే సెప్టెంబర్ 2025 నాటికి దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న హ్యాచ్‌బ్యాక్ మారుతి సుజుకి వ్యాగన్ఆర్ పై కంపెనీ రూ.60 వేల వరకు తగ్గింపును అందిస్తోంది.
మారుతి వ్యాగన్ఆర్ పై ఈ ఆఫర్ లో రూ.45,000 వరకు వినియోగదారుల తగ్గింపు, రూ.15,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. డిస్కౌంట్ కోసం మీరు సమీపంలోని డీలర్‌షిప్‌ను సంప్రదించవచ్చు. మారుతి వ్యాగన్ఆర్ ఫీచర్లు, ధర, పవర్‌ట్రెయిన్ గురించి తెలుసుకుందాం.

**మారుతి వాగన్ఆర్ ఆన్-రోడ్ ధర ఎంత?**

మారుతి వ్యాగన్ఆర్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 5.78 లక్షల నుండి ప్రారంభమై రూ. 7.62 లక్షల వరకు ఉంటుంది. దీని బేస్ వేరియంట్‌ను ఢిల్లీలో కొనుగోలు చేస్తే దాదాపు రూ. 24 వేల రిజిస్ట్రేషన్‌తో పాటు దాదాపు రూ. 22 వేలు బీమా కోసం చెల్లించాల్సి ఉంటుంది. దీనితో పాటు ఇతర ఛార్జీలుగా రూ. 5685 చెల్లించాల్సి ఉంటుంది. దీని తర్వాత దాని ఆన్-రోడ్ ధర రూ. 6.30 లక్షలు అవుతుంది.


**మారుతి వ్యాగన్ఆర్ పవర్ ట్రైన్:**

మారుతి వ్యాగన్ఆర్ మూడు ఇంజన్ ఆప్షన్‌లను కలిగి ఉంది. 1.0 లీటర్ పెట్రోల్, 1.2 లీటర్ పెట్రోల్, 1.0 లీటర్ పెట్రోల్ +CNG . దీని పెట్రోల్ వెర్షన్ లీటరుకు 25.19 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అయితే CNG వెర్షన్ 34.05 కి.మీ/కి.మీ వరకు మైలేజీని ఇవ్వగలదు. ఇందులో మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలు రెండూ అందుబాటులో ఉన్నాయి. అందుకే ఈ కారును నగరంలో, హైవేపై సౌకర్యవంతంగా నడపవచ్చు .

# రాబోయే ఐదేళ్లలో తులం బంగారం ధర ఎంత పెరుగుతుందో తెలుసా?

**షాకింగ్ సమాచారం!**

భారతదేశంలో బంగారం ధర రోజురోజుకూ విపరీతంగా పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ప్రస్తుత బంగారం ధర ఆకాశాన్నంటుతుండగా, భవిష్యత్తులో బంగారం ధర ఎలా ఉంటుందో అనే భయం నెలకొంది. ఈ పరిస్థితిలో రాబోయే ఐదు సంవత్సరాలలో అంటే 2030లో బంగారం ధర ఎలా ఉంటుందో నిపుణులు తమ అంచనాలను ఇచ్చారు. ఈ పరిస్థితిలో రాబోయే ఐదు సంవత్సరాలలో బంగారం ధర ఎలా ఉంటుందో నిపుణుల అంచనాలను వివరంగా పరిశీలిద్దాం.2025



ప్రారంభం నుంచి బంగారం ధర క్రమంగా పెరుగుతోంది. ఈ ఏడాది మాత్రమే బంగారం ధర దాదాపు 30 శాతం పెరిగిందని చెబుతున్నారు. 2025 మధ్య నాటికి ఒక గ్రాము 22 క్యారెట్ల బంగారం ధర రూ. 10,000 దాటుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరించారు. అంటే తులం ధర లక్షా రూపాయలు దాటేసింది. అదేవిధంగా ప్రస్తుతం ఒక గ్రాము బంగారం ధర రూ. 10,000 కంటే ఎక్కువ ధరకు అమ్ముడవుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే ఐదేళ్లలో బంగారం ధర చాలా రెట్లు పెరుగుతుందని చెబుతున్నారు నిపుణులు.ఈ పరిస్థితిలో ఆగస్టు 6, 2025న బంగారం ధర ఒక్కసారిగా పెరిగి, గ్రాముకు రూ. 10,005 చేరుకుంది. రాబోయే ఐదు సంవత్సరాలలో అంటే 2030 నాటికి 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 2 లక్షల వరకు పెరుగుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు..

# బాబోయ్.. 6 నెలల్లో మల్టీబ్యాగర్‌కే మెంటలెక్కించిన పెన్నీ స్టాక్.

**లక్ష పెట్టుబడితో చేతికి రూ. 3.10 లక్షలు**

భారత స్టాక్ మార్కెట్లు వరుస లాభాల తర్వాత శుక్రవారం మధ్యాహ్నం యూ టర్న్ తీసుకున్నాయి. గతవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల నేపథ్యంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. ఆ తర్వాత జీఎస్టీ సంస్కరణలతో భారీగా లాభాలు అందుకున్నాయి. ఇక చివరకు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపగా.. షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో చివరకు నష్టాల్లోనే ముగిశాయిమార్కెట్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ విపరీతంగా ఆకట్టుకుటోంది. రోజురోజుకూ అప్పర్ సర్క్యూట్ చేరుతూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. అదే అవాన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్. ఈ మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్ ఏకంగా 39వ



సెషన్‌లోనూ అప్పర్ సర్క్యూట్ తాకింది. ఈ క్రమంలో ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర (రూ. 1.98) చేరడం గమనార్హం. కాగా, 52 వారాల కనిష్ట ధర రూ. 0.52 వద్ద ఉంది. ఇక మార్కెట్ విలువ రూ. 386.38 కోట్లుగా ఉంది.భారత స్టాక్ మార్కెట్‌లో అవాన్స్ టెక్నాలజీస్ షేర్ ధర అసాధారణమైన పెరుగుదలను నమోదు చేస్తోంది. ఇది వరుసగా 39 ట్రేడింగ్ సెషన్ల పాటు అప్పర్ సర్క్యూట్‌ను తాకి, పెట్టుబడిదారులకు కాసుల వర్షం కురిపించింది. ఈ షేర్ కేవలం ఆరు నెలల కాలంలోనే లక్ష రూపాయలను రూ. 3.10 లక్షలుగా మార్చింది. అంటే, గత 6 నెలల కాలంలో ఏకంగా 209 శాతం పెరిగింది. గత 5 ఏళ్ల వ్యవధిలో ఏకంగా 3800 శాతానికిపైగా పెరిగింది. అంటే రూ. 1 లక్ష పెట్టిన వారికి రూ. 39 లక్షల లాభం తెచ్చిపెట్టింది. ఈ అద్భుతమైన వృద్ధి వెనుక ఉన్న కారణాలు, సంస్థ భవిష్యత్తుపై విశ్లేషణ ఇక్కడ తెలుసుకుందాం.సాధారణంగా ఒక పెన్నీ స్టాక్ (తక్కువ ధర గల షేర్) ఇలాంటి అద్భుతమైన ప్రదర్శన కనబరచడం అరుదు. అవాన్స్ టెక్నాలజీస్ షేర్ ధర ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం, సంస్థ చేపట్టిన వ్యూహాత్మక చర్యలు. ముఖ్యంగా, 'ఎక్సెస్2సెల్.కామ్' అనే బి2బి ఇన్వెంటరీ లిక్విడేషన్ మార్కెట్‌ప్లేస్‌ను కొనుగోలు చేసేందుకు సంకేతాలు ఇవ్వడమే ఈ ర్యాలీకి ఊతమిచ్చింది. ఈ ప్రకటన కంపెనీ వ్యాపారంలో కొత్త వృద్ధి అవకాశాలను తెరిచింది.

# మళ్లీ టీ20 జట్టులో సామ్ కరన్..

**డేంజరస్ ఓపెనర్‌కు చుక్కెదురు..!**

సొంతగడ్డపై వన్డే సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో కంగుతిన్న ఇంగ్లండ్ టీ20 సిరీస్‌లో విజయమే లక్ష్యంగా పెట్టుకుంది. తమకు అచ్చొచ్చిన పొట్టి ఫార్మాట్‌లో సఫారీలకు చెక్ పెట్టాలనుకుంటోంది ఆతిథ్య జట్టు. అందుకే.. మ్యాచ్ విన్నర్ అయిన సామ్ కరన్ ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు సెలెక్టర్లు. టీ20 వరల్డ్ కప్ తర్వాత ఫామ్ కోల్పోయిన కరన్.. ఈమధ్యే 'ది హండ్రెడ్ లీగ్'లో గొప్పగా రాణించడంతో ఎంపిక చేశారు. అయితే.. ఈ మెగా టోర్నీలో దారుణంగా విఫలమైన ఓపెనర్ బెన్ డకెట్‌ను పక్కన పెట్టేశారు.దక్షిణాఫ్రికాతో పొట్టి సిరీస్‌కు హ్యారీ బ్రూక్ సారథిగా 16 మందితో కూడిన బృందాన్ని ప్రకటించింది ఇంగ్లండ్ బోర్డు. ఇందులో జోస్ బట్లర్, జోఫ్రా ఆర్చర్ వంటి సీనియర్లు ఉండగా.. బెన్ డకెట్‌కు మాత్రం చోటు దక్కలేదు. త్వరలోనే



న్యూజిలండ్ పర్యటన, యాషెస్ సిరీస్‌ను దృష్టిలో ఉంచుకొని అతడికి సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాల మధ్య మూడు టీ20 సిరీస్ సెప్టెంబర్ 10న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 12న రెండో మ్యాచ్, సెప్టెంబర్ 14న మూడో మ్యాచ్ జరుగనున్నాయి. ఐర్లాండ్‌తో జరుగబోయే టీ20 సిరీస్‌కు జాకబ్ బెథెల్ కెప్టెన్‌గా ఎంపికైన విషయం తెలిసిందే.

**దక్షిణాఫ్రికా సిరీస్ కోసం :** హ్యారీ బ్రూక్(కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, బ్రాండన్ కార్సే, సామ్ కరన్, లియాం డాసన్, విల్ జాక్స్, సకీబ్ మహమ్మద్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జేమీ స్మిత్, ల్యూక్ వుడ్.

**ఐర్లాండ్ సిరీస్ కోసం :** జాకబ్ బెథెల్(కెప్టెన్), రెహాన్ అహ్మద్, టామ్ బాంటన్, జోస్ బట్లర్, సామ్ కరన్, లియాం డాసన్, విల్ జాక్స్, సకీబ్ మహ్మూద్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, ల్యూక్ వుడ్, జోర్డాన్ కాక్స్, సోని బేకర్, టామ్ హర్ట్లే.

# ఆరోజు నేను 'ఉపవాసం'.. యినా పాకిస్థాన్‌పై సెంచరీతో చెలరేగాను..!

ప్రపంచ క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఫ్యాన్స్ ఎక్కడలేని ఆసక్తి చూపిస్తారు. అందుకే దాయదుల పోరుకోసం కళ్లలో వొత్తులు వేసుకొని ఎదురుచూస్తారు అభిమానులు. ఇక చిరాకాల ప్రత్యర్థిపై వీరావేశంతో ఆడుతుంటారు టీమిండియా క్రికెటర్లు. సచిన్ టెండూల్కర్ నుంచి విరాట్ కోహ్లీ వరకూ పాక్‌పై రెచ్చిపోయిన ఆడిన ఆటగాళ్లను చూశాం. వీళ్లలో వీరేంద్ర సెహ్వాగ్ కూడా ఒకరు. అది కూడా ఉపవాసం ఉంటూనే శత్రుదేశంపై వీరూ విధ్వంసక సెంచరీతో చెలరేగాడు. దాదాపు పదిహేడేళ్ల క్రితం నాటి మ్యాచ్‌ను గుర్తు చేసుకున్న ఈ మాజీ ఓపెనర్ ఏం చెప్పాడంటే..?భారత జట్టు చివరిసారిగా 2008లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లింది. కరాచీలో జరిగిన వన్డే మ్యాచ్‌లో ప్రత్యర్థి నిర్దేశించిన 302 పరుగుల ఛేదనలో సెహ్వాగ్ విశ్వరూపం చూపించాడు. దూకుడుకు కేరాఫ్ అయిన వీరూ పాక్ ప్రధాన బౌలర్లను ఊచకోత కోస్తూ



స్కోర్‌బోర్డును ఉరికించాడు. కేవలం 95 బంతుల్లోనే 119 రన్స్ బాది జట్టు విజయానికి బాటలు వేశాడు. అయితే.. ఆ మ్యాచ్ రోజున సెహ్వాగ్ ఉపవాసం ఉన్నాడట. ఈ విషయం ఇప్పటివరకూ అతడు చెబితేగానీ ఎవరికీ తెలియదు. 'అవును.. ఆరోజు నేను ఉపవాసం ఉన్నాను. ఖాళీ కడుపుతోనే బ్యాటింగ్‌కు వెళ్లాను. నా ఆకలి తీరాలంటే ఎక్కువ రన్స్ చేయాలి అనుకున్నాను. అనుకున్నట్టే జట్టు విజయానికి తోడ్పడే ఇన్నింగ్స్ ఆడాను' అని గుర్తు చేసుకున్నాడీ నజఫర్‌గఢ్ నవాబ్. ఆ మ్యాచ్‌లో 125.6 స్ట్రయిక్ రేటుతో విరుచుకుపడిన వీరూ 12 ఫోర్లు, 5 సిక్సర్లతో శతకగర్జన చేశాడు. దాంతో.. టీమిండియా ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది.మరో విషయం.. భారత్ తరఫున టెస్టుల్లో తొలి ట్రిపుల్ సెంచరీ వీరుడిగా చరిత్ర సృష్టించిన వీరు.. పాక్‌పైనే ఆ రికార్డు సాధించాడు. ఇప్పుడు అతడి కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ సైతం జూనియర్ స్థాయిలో దుమ్మురేపుతున్నాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఈ చిచ్చరపిడుగు తండ్రిని తలపించే బ్యాటింగ్‌తో అలరిస్తున్నాడు.

## స్పోర్ట్స్

# చరిత్ర సృష్టించిన భారత ఆర్చర్లు

**కాంపౌండ్ విభాగంలో తొలి స్వర్ణం..**



ప్రపంచ వేదికలపై భారత ఆర్చర్లు మరోసారి సత్తా చాటారు. ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో కొన్నేళ్లుగా ఊరిస్తూ వస్తున్న పతకాన్ని సాధించారు. కాంపౌండ్ టీమ్ విభాగంలో దేశానికి తొలి పసిడి అందించింది పురుషుల బృందం. ఆదివారం జరిగిన ఫైనల్లో రిషభ్ యాదవ్, ప్రథమేశ్ ఫుగే, అమన్ సైనీల త్రయం ఫ్రాన్స్ ఆర్చర్లకు చెక్ పెట్టింది. హోరాహోరీగా సాగిన పోరులో 235-233తో మన జట్టు విజయం సాధించింది.ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో మహిళల టీమ్ మహిళల టీమ్ ఈసారి రజతంతో సరిపెట్టుకుంది. కాంపౌండ్ టీమ్ విభాగంలో నిరాశపరిచినా.. మిక్స్‌డ్ టీమ్ ఫైనల్లో రెండో స్థానంతో రజతం కొల్లగొట్టింది. అయితే.. పురుషుల కాంపౌండ్ టీమ్ విభాగంలో రిషభ్, ప్రథమేశ్, అమన్ బృందం మాత్రం పసిడితో మెరిసింది. ఫైనల్ తొలి రౌండ్‌లో 57-59తో వెనకబడినప్పటికీ ఒత్తిడికి లోనవ్వలేదు ఈ ముగ్గురు. చెక్కుచెదరని ఏకాగ్రతను కనబరిచి రెండో రౌండ్‌లో వరుసగా ఆరుసార్లు పది పాయింట్లు సాధించారు. దాంతో, 176-176తో స్కోర్లు సమం అయ్యాయి.నిర్ణయాత్మక మూడో రౌండ్‌లో ఫ్రాన్స్ ఆర్చర్ 9 పాయింట్లకే పరిమితం కాగా.. ప్రథమేశ్ గురి తప్పకుండా పది పాయింట్లు సాధించడంతో చరిత్రాత్మక గోల్డ్ మెడల్ వచ్చింది. తద్వారా పోడియంపై సగర్వంగా నిలబడిన ఈ త్రయం మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. 'ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ ఫైనల్లో ప్రథమేశ్ ఒక్కడే కాదు.. ముగ్గురు ఆర్చర్లు గొప్ప ప్రదర్శన చేశారు. ఏమాత్రం ఒత్తిడిలోకి లోనవ్వకుండా లక్ష్యాన్ని గురి చూసి బాణం వదిలారు. సమిష్టిగా రాణించడంతో భారత్ ఖాతాలో పసిడి పతకం చేరింది' అని చీఫ్ కాంపౌండ్ కోచ్ జివన్‌జ్యోత సింగ్ తేజా పీటీఐతో వెల్లడించాడు.